DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, నవంబర్ 18, 2025

# పౌష్టికాహార లోపం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యం

- చిన్నపిల్లలు దేవుళ్ళతో సమానం
- ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తాం
- అంగన్వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలి.
- కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు ధీటుగా అంగన్వాడి కేంద్రాలు.
- ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలు పంపిణీ.
- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క




5 లో




- భద్రాద్రి లో భక్తుల ఆవేదన
- ప్రముఖ పుణ్య క్షేత్రంలో మంచి నీరు కరువు
- లక్షలు రూపాయలు వెచ్చించిన ఫ్రిడ్జ్ లు నిరుపయోగంగా పడేసారు
- నిత్యం భక్తులతో కల కలలాడే క్షేత్రంలో అధికారుల పర్యవేక్షణ లోపం

# రామయ్య మా దాహం తీర్చయ్య

2 లో

ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం లో మంచినీటి ఇక్కట్లు భక్తుల్లో తీవ్ర అసంతృప్తి రేపుతోంది భద్రాద్రి శ్రీరాముడి దర్శనం కోసం దేశ నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం. కోరిన కోరికలు తీర్చే క్షేత్రంగా పేరుగాంచినా భక్తుల దాహం మాత్రం ఎవరు తీర్చాలి? ఇదే ప్రశ్నగా ఇప్పుడు భద్రాచలంలో భక్తుల మనసుల్లో ఆవేదన వ్యక్తమవుతోంది.ప్రతిరోజూ వేలాది మంది దర్శనం కోసం వస్తుండగా వారికి అత్యవసరమైన మంచినీటి సౌకర్యం పూర్తిగా దెబ్బతింది. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఫ్రిడ్జ్లు ఎక్కడికక్కడ నిరుపయోగంగా మూలకు పడేసినట్టే ఉన్నాయి. ఏకైక ఉచిత తాగునీటి వనరులు పనిచేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోరిన కోరికలు నెరవేరాలని ఆశిస్తూ వచ్చేవారికి తాగేందుకు ఒక గ్లాస్ నీరు కూడా అందకపోవడం అత్యంత బాధాకరం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానికులు,కొందరు వ్యక్తిగతంగా నీరు కొనుక్కుని తాగుతుండగా, ఆర్థికంగా బలహీనమైన భక్తులకు మాత్రం తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు.

భద్రాచలం, నవంబర్ 17 (డిడి9 వార్త)



# ప్రజావాణికి 62 దరఖాస్తులు

- సత్వరమే పరిష్కరించాలి
- బాధితులకు న్యాయం చేయాలి
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

4 లో



# స్వామియే శరణం అయ్యప్ప

- నిత్యం అయ్యప్ప నామస్మరణలతో మారుమోగుతున్న ఆర్ఎఫ్ సి ఎల్ క్షేత్రం
- ఆర్ఎఫ్ సి ఎల్ లో వెలసిన హరిహర సుతుడు
- మణికంఠ మహిమతో వెలిగిన ఆరాధ్య దైవం
- మూడు దశాబ్దాల క్రితం కొలువైన అయ్యప్ప ఆలయం
- ముప్పై ఏళ్లుగా వేలాది మంది ఆకలి తీరుస్తున్న అన్నదాన యజ్ఞం
- చిన్న రేకుల షెడ్లో మొదలై భక్తుల విశ్వాసంతో శోభించిన మహాసన్నిధి

10 లో

నిత్యం స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణలతో మారుమోగే పవిత్ర స్థలం ఆర్ఎఫ్సిఎల్ అయ్యప్ప ఆలయం. మూడు దశాబ్దాల క్రితం చిన్న రేకుల షెడ్లో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమైన ఈ దేవాలయం, భక్తుల విశ్వాసం, అయ్యప్ప స్వామివారి కరుణతో ఇప్పుడు మహాసన్నిధిగా వెలిగిపోతోంది. ఆర్ఎఫ్సిఎల్ ప్రాంతంలో వెలసిన హరిహరసుతుడు మణికంఠ స్వామి, స్థానిక భక్తులను మాత్రమే కాదు.. దూర ప్రాంతాల నుంచి వచ్చే అయ్యప్ప మాలధారణ భక్తులను కూడా ఆకర్షించే ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. చిన్న ప్రయత్నంగా ప్రారంభమైన ఈ ఆలయం, కాలక్రమేణా భక్తుల చేతుల మీదుగా రూపురేఖలు మార్చుకుంది.

పెద్దపల్లి, డీడీ9 వార్త



# భద్రాద్రిలో శివయ్యకు లక్ష బిల్వార్చన

- గోదావరిలో కార్తీక స్నానాలు ఆచరించిన భక్తులు
- ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన రామయ్య
- నిత్యన్నదాన పథకంకు విరాళం

6 లో




# రామయ్య మా దాహం తీర్చయ్య

ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం లో మంచినీటి ఇక్కట్లు భక్తుల్లో తీవ్ర అసంతృప్తి రేపుతోంది భద్రాద్రి శ్రీరాముడి దర్శనం కోసం దేశ నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం. కోరిన కోరికలు తీర్చే క్షేత్రంగా పేరుగాంచినా భక్తుల దాహం మాత్రం ఎవరు తీర్చాలి? ఇదే ప్రశ్నగా ఇప్పుడు భద్రాచలంలో భక్తుల మనసుల్లో ఆవేదన వ్యక్తమవుతోంది.ప్రతిరోజూ వేలాది మంది దర్శనం కోసం వస్తుండగా వారికి అత్యవసరమైన మంచినీటి సౌకర్యం పూర్తిగా దెబ్బతింది. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఫ్రిడ్జ్‌లు ఎక్కడికక్కడ నిరుపయోగంగా మూలకు పడేసినట్లే ఉన్నాయి. ఏకైక ఉచిత తాగునీటి వనరులు పనిచేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోరిన కోరికలు నెరవేరాలని ఆశిస్తూ వచ్చేవారికి తాగేందుకు ఒక గ్లాస్ నీరు కూడా అందకపోవడం అత్యంత బాధాకరం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానికులు,కొందరు వ్యక్తిగతంగా నీరు కొనుక్కుని తాగుతుండగా, ఆర్థికంగా బలహీనమైన భక్తులకు మాత్రం తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు.

- భద్రాద్రి లో భక్తుల ఆవేదన
- ప్రముఖ పుణ్య క్షేత్రంలో మంచి నీరు కరువు
- లక్షలు రూపాయలు వెచ్చించిన ఫ్రిడ్జ్ లు నిరుపయోగంగా పడేసారు
- నిత్యం భక్తులతో కలకలలాడే క్షేత్రంలో అధికారుల పర్యవేక్షణ లోపం

**భద్రాచలం, నవంబర్ 17 (డిడి9 వార్త)** దక్షిణ అయోధ్యగా విరసిల్లుతున్న పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో భక్తులకు కనీస సౌకర్యాల కల్పనలో స్థానిక పంచాయతీ అధికారులు ఎంతటి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారో తాజా ఉదంతం నిరూపిస్తోంది. దేశ నలుమూలల నుండి భద్రాద్రి రామయ్య దర్శనం కోసం తరలివచ్చే వేలాది మంది భక్తుల దాహార్తిని తీర్చడం కోసం లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్‌లు నేడు పూర్తిగా మూలనపడ్డాయి. నిర్వహణ, పర్యవేక్షణ పూర్తిగా గాలికొదిలేయడంతో ప్రభుత్వ సొమ్ము వృథా అవుతుండగా, మండుటెండల్లో భక్తులు చల్లటి తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రామాలయం వెళ్లే మార్గంలో నాలుగు కీలక ప్రాంతాల్లో - ఫైర్ స్టేషన్ పక్కన ఒకటి, రామాలయం సమీపంలో ఒకటి, బ్రిడ్జి సెంటర్ పార్కు పక్కన ఒకటి, గోదావరి కరకట్ట దగ్గర ఒకటి - ఈ ఫ్రిడ్జ్‌లను ఏర్పాటు చేశారు. అయితే, ప్రస్తుతం ఈ ఫ్రిడ్జ్‌లన్నీ శుభ్రతకు నోచుకోకుండా, కనీసం త్రాగునీరు కూడా ఏర్పాటు చేయకుండా నిరుపయోగంగా ఉండి భక్తులకు దర్శనమిస్తున్నాయి.

ప్రభుత్వ సొమ్మును ఖర్చుచేసి ఏర్పాటు చేసిన ఈ ఫ్రిజ్‌లను శుభ్రం చేయకుండా, వాటిలో త్రాగునీరు కూడా ఏర్పాటు చేయకుండా పూర్తిగా నిరుపయోగంగా పడవేయడంపై భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వేల మంది భక్తులు సంచరించే ఈ పుణ్యక్షేత్రంలో ప్రాథమిక అవసరమైన త్రాగునీటిని కూడా అందించడంలో పంచాయతీ యంత్రాంగం విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లక్షల రూపాయల ప్రజాధనం వృధా అయినప్పటికీ, అధికారులు పట్టించుకోకపోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'రామ రామ ఇదేం పని' అంటూ నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇకనైనా తక్షణమే సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి, మూలనపడిన ఈ ఫ్రిడ్జ్‌లను శుభ్రపరిచి, వాటిలో తాగునీరు ఏర్పాటు చేయాలని, తద్వారా రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చాలని భక్తులు, స్థానికులు తీవ్రంగా కోరుతున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి భక్తులకు ఉపశమనం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.












# మేడారం తాడ్వాయి మధ్య కల్వర్టుల పనులు భేష్..!!

- **జాతరకు బస్సులు సులబంగా నడిసేవిధంగా పనులు ఉన్నాయి,,**
- **ఎక్స్ లెంట్ గా చేశారయ్యఈప నులు ,ఎంతబాగున్నాయె,,**
- **నీళ్లుబాగా చల్లి దుమ్ము లేవ కుండా చేశారు,,**
- **ఆర్ అండ్ బి ఎస్ ఈ వెల్లడించె, డి ఈ ఏ ఈ వెంట ఉండె,,**



**ఏటూరునాగారంఏజెన్సీ నవం బర్ 17 (డిడి 9 వార్త)**

మేడారం వెల్లె రోడ్డుకు నిర్మిస్తున్న కల్వర్టుల పనులను ఆర్ అండ్ బి శాఖ ఉన్నాతాదికారి అద్వర్యంలో పరశీలించారు మహజాతర సమీపిస్తుంది. వాహనాలలో భక్తులు బాగావస్తున్నారు, రోడ్డువెడల్పుగా ఉండాలని ప్రభుత్వం నిధులుమంజూరి చేసింది, ఈక్రమంలో ముందుగా మేడారం తాడ్వాయి మధ్యలో ఉన్నటువంటి కల్వర్టులను నిర్మించాలని కలెక్టర్ దివాకర్ టి ఎస్ సంబందితశాఖ ఉన్నతాదికారులను ఆదేశించారు, ఈక్రమంలో కాంట్రాక్టర్ కల్వర్టుపనులు చేస్తున్నారు, పనులు ఏవిధంగా ఉన్నాయె చూసెందుకు ఆర్ అండ్ బి ఎస్ ఈ ,మిగతా అధికారుల బృందం సందర్సించారు, ప్రతీ కల్వర్టునిర్మాణాన్ని పరశీలించారు చాలాకొలబద్దంగా నిర్మించినట్లు తెలిపారు, పనులుబాగున్నాయని ఎక్కడ చూసినా ఏమితేడా లేకుండా ఉండటం, చేయడం ఆ పనులుచేసిన కాంట్రాక్టర్ గొప్పతనమన్నారు, చాలాప్రదేశాల్లో గ్రామాలలో చూశాము, ఎదొచేద్దాము అనిపనులు సక్రమంగా చేసిచేయనట్లు దులిపేసె రోజులివి, కాని ఈపనులు భేష్ గా ఉన్నాయి, దుమ్ములేవకుండా నీళ్లుచల్లారు అని ఎస్ ఈ అన్నారు, మిగతా అధికారులు ఈ ఈ ,డిడి ఎ ఈ సంతోషం వ్యక్తంచేశారు, జాతరకు భక్తులను తరలించె బస్సులు సులబంగా వెల్లెటట్లు కల్వర్టెలు నిర్మించడం ఎంతో బాగుందన్నారు సూడండయ్య పనులు ఎంతబాగున్నయె అని అనడం బాగుంది,చాలాసంవత్సరాలకు మేడారం న్నితాడ్వాయి మధ్యలో బాగుచేయడం జరూగుతుంది. అంతేకాకూండా కల్వర్టులను పెంచారు. అటుమంటి పనులు ఇప్పుడు చేస్తున్నారు ఎంతొ ఆనందంగ ఉందని తెలిపారు, బస్సులకు వెసులు బాటు కలుగును, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉంటుంది, ఆర్ అండ్ బి అదికారులు కూడా పనులు బాగున్నాయన్నారు,



## రామప్పలో కార్తీక మాస చివరి రోజు పూజలు

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

కార్తీక మాసం చివరి సోమవారం రోజున రామప్ప దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులు రామ లింగేశ్వర గోస్వామిని పూజించి తీర్ధ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో హాజరై దేవాలయా ఆవరణలోని శివలింగం వద్ద మారేడు చెట్టు వద్ద వత్తులు కాల్చి కొబ్బరికాయలు సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఉమా శంకర్ అయ్యగారు తీర్ధప్రసాదాలు అందజేశారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

- **ధర్నాలో పాల్గొన్న పెన్సినర్ల సంఘం నాయకులు**

**చింతకాని,నవంబర్ 17,(డిడి9 వార్త):**

మార్చి 2024 తర్వాత రిటైర్మెంట్ అయిన ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల పెన్షనర్లు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి మండల పెన్సినర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ తమకు న్యాయంగా రావలసిన రిటైర్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని వారు విమర్శించారు,గత 20 నెలలుగా రిటైర్మెంట్ అయినప్పటికీ ఏ ఒక్క ఉద్యోగికి కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని, అనేకమంది ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రంలో 30 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ సంఘం బాధ్యులు అంబటి శాంతయ్య,కంచుమర్తి పుల్లయ్య,మండల సంఘంబాధ్యులు మధుసూదన్ రెడ్డి,రాంచంద్రరావు,మాధవరావు,ఆదినారాయణ, రెహముద్దీన్,మస్తాన్,వెంకటేశ్వర రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





### తెలంగాణ పై పంజా
## విసురుతున్న చలి పులి

- **దారుణంగా పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు..**

**మణుగూరు.నవంబర్17, DD9 వార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత నానాటికి పెరిగిపోతోంది. తెలంగాణా వాసులు చలికి గజ గజ వణుకుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ అధికారులు పది జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. రాబోయే రెండు రోజుల్లో సాధారణ స్తాయి కంటే రెండు నుండి మూడు డిగ్రీలు రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ఓ వైపు మంచు దుప్పటి కప్పేస్తుంటే,మరోపక్క చలి గజ గజ వణికిస్తోంది.నవంబర్ మాసం లోనే చలి తీవ్రత ఈ విధంగా ఉంటే రాబోయే జనవరి,ఫిబ్రవరి నెలల్లో చలి తీవ్రత ఇంకెలా ఉంటుందో అని ప్రజలు భయ బ్రాంతులకు గురవుతున్నారు. చలి తీవ్రత దృష్ట్యా పిల్లలు,వృద్ధులు బయటకు వెళ్లేటప్పుడు క్యాప్ లు, స్వెట్టర్లు ధరించి వెళ్లాలని,జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.



# కొత్తగూడలో ఘనంగా శంకరన్న వర్ధంతి

**డిడి9 వార్త, ములుగు బ్యూరో :**

కొత్తగూడ మండలం గాంధీనగర్లో శంకరన్న 33వ వర్ధంతి సందర్భంగా ఉద్యమ మిత్రుల ఆధ్వర్యంలో శంకరన్న వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగినది ఉద్యమ సహచరులు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది అనంతరం ఈ నెల 29వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరపత్రాన్ని కామ్రేడ్ శంకరన్న స్థూపం వద్ద ఆవిష్కరించడం జరిగినది ఈ కరపత్రాన్ని ఆవిష్కరించిన పూర్వ పిడిఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ అగ్రనేతలు కామ్రేడ్ కాకి భాస్కర్ తీగల జీవన్ గౌడ్ ఎస్ రవన్న సీనియర్ జర్నలిస్టు సంతోష్ సిపియూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న న్యూ డెమోక్రసీ పార్టీ మహబూబాద్ జిల్లా నాయకులు శ్రీశైలం భీమన్న మాద్రాజు వెంకన్న కొత్తగూడ మాజీ ఎంపీపీ ఈసం సమ్మన్న కర్ణాటక సమ్మన్న సి పి యు ఎస్ ఐ భూపాల్ పల్లి ములుగు జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ చంద్రగిరి శంకర్ సంజీవ్ అన్న ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు నాయకురాలు అరుణ్ అక్క విజయక్క భాగ్యక్క రాధక్క మంజుల రమక్క ఇంకా తదితర మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు టిఆర్ఎస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షులు వేనన్న పూర్వ పిడిఎస్యు నాయకులు మండల యుగంధర్ అరుణోదయ రాష్ట్ర నాయకులు పాల్ రైతు కూలి సంఘం నాయకులు కొండన్న ఎల్పి రామ్ బిక్కినేని రామారావు, ఈసాల చంద్రన్న రామారావు, ఈశ్వర, చంద్రన్న, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ నిర్వహిస్తున్నామని ఆ వర్ధంతి సభకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలిరావాలని ముంజల బిక్షపతి గౌడ్ కరపత్ర ఆవిష్కరణ సందర్భంగా శంకరన్న వర్ధంతి సభలో ముంజల బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు. పూర్వ ఉద్యమ మిత్రుడు కార్మిక సంఘ నాయకుడు కుమార్ అన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కి 62 దరఖాస్తులు

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్. ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 62 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలు 17, గృహ నిర్మాణ శాఖకు 12, పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 01, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల వచ్చాయి. సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన. 62 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులకు భద్రయ్య ఆశీర్వాదం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య ములుగు జిల్లా కేంద్రంలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్లో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ప్రేమ్ కుమార్ , మన్వితల వివాహము బ్రాహ్మణోత్తములచే వైభవోపేతంగా జరగగా హాజరైన గడ్డం భద్రయ్య వధూవరులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.




## బిజెపి పార్టీలో 50మంది చేరిక

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

బిజెపి ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు సమక్షంలో సుమారు 50 మంది భారతీయ పార్టీలో సోమవారం చేరినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. దేశంలో ఇప్పటికే వివిధ రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉందని, రానున్న రోజుల్లో తెలంగాణలో పార్టీ అధికారంలోకి రానుందని అన్నారు. పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నచ్చి అందరి దృష్టి బిజెపి వైపు ఉందని అన్నారు. బిజెపి లో చేరిన వారిలో నక్క రాజు తో పాటు మెదరి సింధూ జ, ఏంపెల్లి శశిలత, ఎంపెల్లి సమ్మక్క, ఐత శారద, జన్ను స్వరూప, ప్రమీల, మరాఠీ లక్ష్మి, గజ్జి సరోజన, కోలేపాక కొమురమ్మ, ఇనుముల రాజు, పారునందుల శ్రీను, ఎంపెల్లి మహేందర్, మరాఠీ అరవింద్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్య జవహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కర్నాకర్, మండల కార్యదర్శి వెల్పుగొండ రఘువీర్, మండల నాయకులు గంగుల రాజు, సిద్దు, అట్ల రాజు, వినోద్, శ్రీతన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్లాస్పూర్ లో ఐకేపీ కేంద్రం ప్రారంభించిన మనాలి ఠాకూర్

**డిడి9వార్త/రామగుండం నవంబర్ 17:**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి మనాలి ఠాకూర్ ఎక్లాస్పూర్ గ్రామంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభించడం జరిగింది. రామగుండం నియోజకవర్గంలో రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, వారి సతీమణి మనాలి ఠాకూర్ ఈ రోజు కుక్కలగూడూరు గ్రామంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఐకేపీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






### పి డి ఎస్ యూ 23వ జిల్లా మహాసభల సందర్భంగా

## పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు..

**మణుగూరు. నవంబర్ 17**
**డిడి 9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో పీపుల్స్ డెమోక్రాటిక్ స్టూడెంట్స్ యూనియన్ (పి డి ఎస్ యూ) 23వ జిల్లా మహాసభల సందర్భంగా సోమవారం నాడు భారీ ప్రదర్శన నిర్వహించారు.

పట్టణంలోని కిన్నెర కళ్యాణ మండపంలో నిర్వహించిన మహాసభలను ఉద్దేశించి విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ..విద్యారంగం పై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఫీజు రీయంబర్స్మెంట్, మరియు విద్యార్థుల ఉపకార వేతనాలు సరిగా చెల్లించక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణ పై చర్చించి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థినీ, విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.






## గుర్రేవుల పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు

- - విజేతలకు బహుమతుల ప్రధానం

**కన్నాయిగూడెం, నవంబర్ 16, డిడి9వార్త :**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుర్రేవుల జెడ్పిహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో యునైటెడ్ వే హైదరాబాద్ అనే ఎన్జఓ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు షీల్డు, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్తో పాటు ప్రశంసాపత్రాలను ఆ సంస్థ ములుగు జిల్లా ప్రతినిధి టి. రమేష్ అందజేశారు. జెడ్పిహెచ్ఎస్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జమున, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్, పాపయ్య, కవిత, రమేష్, రవీందర్, ఏపీపీసీ చైర్మన్ నర్సమ్మ, పి.ఈ.టి. కుమారస్వామి, సి.ఆర్.పి. రమేష్, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార లోపం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యం

- పిల్లలను ఆరోగ్యంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం.
- చిన్నపిల్లలు దేవుళ్ళతో సమానం ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తాం.
- అంగన్వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలి.
- కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు.
- ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలు పంపిణీ.
- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క.




**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

రాష్ట్రంలోని పేదరికంలో ఉన్న పిల్లలను ఆరోగ్యంగా ఉంచడం కోసమే ప్రభుత్వం బలమైన ఆహారం అందించడానికి చర్యలు తీసుకుంటుందని, చిన్నపిల్లలు దేవుళ్లతో సమానంగా అంగన్వాడీ టీచర్లు చూసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం లోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీస్కూల్ చిన్నారులకు ప్రతీరోజు 100 మి.లీ పాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత తెలంగాణగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని, అంగన్వాడి కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ప్రతిరోజు పాలను అందజేయడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లలు అధిక సంఖ్యలో ఉండడంతో ఈ నూతన కార్యక్రమాన్ని ఇక్కడి నుండే ప్రారంభించడం జరిగిందని వివరించారు. పిల్లలకు అందించే ప్రతి ఆహారాన్ని అంగన్వాడీ టీచర్లు ప్రతిరోజు పరిశీలించాలని, అనారోగ్యానికి గురిచేసే వస్తువులు వచ్చిన పక్షంలో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకున్నారని, ప్రతి టీచర్ కు చీరలు పంపిణీ చేయడంతో పాటు వేతనాలను పెంచడం జరిగిందని అన్నారు. సొంత పిల్లల్లాగానే అంగన్వాడి పిల్లలను చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని సైతం అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని తెలిపారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలకు దీటుగా సెంటర్లను బలోపేతం చేస్తున్నామని, ప్రతి సెంటర్ నిర్వాహకులు పిల్లల తల్లిదండ్రులతో నిత్యం సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అనుకోకుండా మృతి చెందిన పక్షంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, సెంటర్లకు చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చడానికి కృషి చేస్తానని, అంగన్వాడి సెంటర్ లపై అంగన్వాడి సెంటర్ లపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు క్రియాశీల పాత్ర వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కార్యక్రమాన్ని ములుగు జిల్లా నుండి ప్రారంభించడం సంతోషకరంగా ఉందని, జిల్లాలోని ప్రతి సెంటర్లో పిల్లలకు సరిపోను ఆట వస్తువులు, పౌష్టిక ఆహారం అందించడానికి చర్యలు తీసుకుంటమని వివరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని అన్నారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లు ఆవిష్కరించి మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లితండ్రులను ఎవరైతే పిల్లలు నిర్లక్ష్యం చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లితండ్రుల మీద మార్పిడి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలి వివాహాలపై ఏర్పాటుచేసిన పోస్టర్లు మంత్రి ఆవిష్కరించారు. ఈ విషయంలో సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు ఎంత కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాల పంపిణీని ప్రారంభించి ప్రీస్కూల్ చిన్నారులకు ఉచిత 100 మీ.లీ లీటర్ల పాలను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డిడబ్ల్యూఓ తుల రవి, సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే
- డాక్టర్ తెల్లం వెంకట్రావు

**చర్ల, నవంబర్ 17 (డిడి 9 వార్త)**

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో సోమవారం చర్ల, చర్ల మండలంలోని కుదునూరు, సత్యనారాయణ పురం, మేడివాయి, గొమ్ముగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామరైతులు, మండల అధికారులు, మండల నాయకుల సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతే రాజు అన్న నినాదంతో రైతులు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే వ్యవసాయ అధికారులు ఆ ధాన్యాన్ని తీసుకొవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఈదయ్య, ఏపీఎం లక్ష్మీ దుర్గ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, సొసైటీ చైర్మన్ పరిచూరి రవికుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస రావు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# హలో మాల-ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- జాతీయ మాలమహానాడు
- తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ములుగు నియోజకవర్గం ఇన్చార్జి జనగాం రవీందర్ అధ్యక్షతన, హలో మాలచలో ఢిల్లీ పోగ్రాం కి ములుగు జిల్లా ఇంచార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, రాష్ట్ర పొలీట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం "ఛలో ఢిల్లీ" కి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. జాతీయ మాల మానాడు తెలంగాణ రాష్ట్ర పొలీస్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదంలోకి వచ్చిన రోజు నవంబర్ 26 రోజే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని పౌరులకు హక్కులు మరియు దేశ ప్రజలందరికీ, ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని కల్గించిన మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలలోనే ఎక్కడ లేని విధంగా, మహిళలకు, పురుషులతో సమానమైన హక్కులను కల్పించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్, ఈ దేశానికి సుస్థిర మహోత్తర రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలైనా పాలకులు రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీసే విధంగా దళితులపై దాడులు వారి హక్కులకు భంగం కల్పిస్తూ పాల్పడుతున్నారు. ఉదాహరణకి గౌరవ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గావాయ్ పై సుప్రీం కోర్ట్ లోనే మతోన్మాద లాయర్ షూ విసరడం ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న దళితులకే ఈ పరిస్థితి ఉంటే ఇక దేశంలో ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. అదేవిధంగా మాల జాతికి ఏ సమస్య వచ్చినా వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు చారిత్రాత్మకంగా సుమారు 1200 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేసి ముగింపు రోజు 10 లక్షల మందితో మహాసభ జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తేవడం జరిగింది, అదేవిధంగా మొన్నటికి మొన్న మాలల, అనుబంధ కులాల విద్య ఉపాధి అవకాశాలను జీవో 99 ద్వారా తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే జీవో నెంబర్ 99 ని సవరించి రోస్టర్ విధానాన్ని సవరించాలని రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం పెద్ద ఎత్తున జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది. పై విధంగా మాలలకు మరియు దళితులకు ఏ సమస్య వచ్చినా అంబేద్కర్ వారసులుగా ముందుంటూ జాతీయ మాలమహానాడు రాష్ట్రస్థాయిలోనే కాదు ఢిల్లీ వీధుల్లో సైతం నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకొని ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాజ్యాంగ హక్కుల సాధన సభ ద్వారా పలు డిమాండ్స్ తో నవంబర్ 26వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించుకోవడం జరుగుతుంది, కాబట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాలలు, మాల అనుబంద కులాల మరియు దళిత నాయకులు, మేధావులు, విద్యార్థి నాయకులు,కార్యకర్తలు ,పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాదరి రాంబాబు, జిల్లా నాయకులు కాళ్ళ రామకృష్ణ,తోగరు అశోక్, రఘు, దండ్రే శంకర్, ఊళ్లేరావు శ్రవణ్ కుమార్ మరియు మంగపేట మండల అధ్యక్షులు మంచాల నాగేంద్ర కుమార్, వెంకటాపూర్ మండల నాయకులు కుక్కల నారాయణ, నారామల్ల సారంగపాని తదితరులు పాల్గొన్నారు.





# ఏజెన్సీలో సుడిగాలిపర్యటన చేస్తున్న మడెపూర్ణిమ..!!

- **ప్రజల అభివద్ధియె కాంగ్రేసు లక్షం,**
- **శుభర్యాలకు హజరవుతు ఏజెన్సి ప్రజలతొ మమేకం,,**
- **సేవలందిస్తున్న మడెపూర్ణిమ ,,**

**ఏటూరునాగారం ఏజెన్సీ డిడి 9వార్త (నవంబర్ 27)**

ఏజెన్సీలోని ప్రజలను కలుస్తు కాంగ్రేసు పార్టీ బలోపితానికి కృషిచేస్తున్న మడెపూర్ణిమ ఎన్నొ సెవలందిస్తున్నారు, ములుగుజిల్లాలొని అన్నిమండలాల వారిగా గ్రామాలను సందర్శిస్తున్నారు తన తండ్రి ఎట్టి వెంకటనర్సయ్య మాజి సర్పంచు సీనియర్ కాంగ్రేసు నేత అడుగుజాడల్లొ నడుస్తూ పనిచేస్తున్నారు, అన్ని మండలాల వారిగా పర్యటిస్తున్నారు, అన్నివర్గాలప్రజలతొ కలుస్తున్నారు, ప్రజల బాగులను తెల్సుకుంటున్నారు, శుభకార్యాలకు హాజరై పెల్లిజంటలను ఆశీర్వదీస్తున్నారు, ప్రజలు కూడ మడెపూర్ణిమ సలహలు, సూచనలు పాటిస్తూ సమస్యలను తెలుపుతున్నారు, ప్రజాసమస్యలను అధికారుల దృష్టికితీసుకెల్లుతు ప్రజాసమస్యలను పరిస్కరించుటకు కృషిచేస్తామని తెలుపుతున్నారు,



# మధిర డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సమావేశం

**బోనకల్,నవంబర్ 17,(డీడీ9 వార్త):**

వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కమిటీ సమావేశం బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు సోమవారం ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నర్సయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి అయినా పరిష్కారం కాకపోతే వాటి పరిష్కారం కొరకు గ్రామీణ కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు ద్వారా సాధించుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి 5 మండలాల అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మా భూమి మాకే కేటాయించండి

**డిడి9వార్త/రామగుండం నవంబర్ 17:**

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కోరిన దళిత కాలనీ వాసులు ఈరోజు లింగాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో లెదర్ ఫ్యాక్టరీ కొరకు కేటాయించిన భూమిని సందర్శించడానికి వచ్చిన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కి వినతి పత్రం ఇచ్చిన లింగాపూర్ గ్రామస్తులు గత కొంతకాలం నుండి లింగాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో లెదర్ ఫ్యాక్టరీ నిర్మించాలని అనేక దళిత సంఘాలు ఎస్సీ ఎస్టీ కమిషన్ నుంచి ఒత్తిడి తీసుకొచ్చి ఇటీవల కలెక్టర్ ఆదేశాలతో ఆ భూమిని కేటాయించినట్టు ప్రకటన చేశారు కాగా ఈ విషయంపై లింగాపూర్ లోని వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు మరియు దళిత కాలనీకి చెందిన ప్రజలందరూ ఈరోజు అక్కడికి చేరుకొని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ని మరియు అడిషనల్ కలెక్టర్ ని ఇది గతంలో లింగాపూర్ ఎస్సీ కాలనీ కోసం కేటాయించిన భూమి అని ఇక్కడ లెదర్ ఫ్యాక్టరీ పడడం వల్ల దళిత కాలనీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని అలాగే లింగాపూర్ ఓపెన్ కాస్ట్ వలన ముంపుకు గురైన ఎస్సీ కాలనీ పునరావాసం కింద ఇక్కడ భూమి ని కేటాయించాలని గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని కాబట్టి ఆ భూమిలో ఏ ఇండస్ట్రీ గాని చేపల చెరువు గాని పెట్టవద్దని ఆ భూమిని మా ఇంటి స్థలాల కొరకే కేటాయించాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఈ విషయాన్ని కలెక్టర్ కి ఆదేశిస్తానని వేరేచోట లెదర్ ఫ్యాక్టరీ కి భూమిని కేటాయించాలని చెప్తానని అన్నారు,దీనికి ఎస్సీ కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నిమ్మరాజుల రవి, ఇరికిల్ల శంకరయ్య,కాసర్ల మల్లేష్,అర్సనపెల్లి శ్రీనివాస్, కంపెల్లి చంద్రయ్య,ఇరికిల్ల శ్రావణ్, ఇరికిల్ల శ్రీనివాస్,గాలి ఎల్లయ్య, శివయ్య, తిరుపతి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు





# ఎక్సలెంట్ బాషా హైస్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**పినపాక/ నవంబర్ 17 డి డి 9 వార్త,**

పినపాక మండలం,ఇ . బయ్యారం x రోడ్ లో గల ఎక్సలెంట్ బాషా హైస్కూల్ నందు నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురష్కరించుకొని క్రీడా పోటీలు మంగళ వారం, నవంబర్ 11 ఎక్సలెంట్ విద్యా సంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ వారు ఘనంగా ప్రారంభించారు. నవంబర్ 16 ఆదివారం ముగిసాయి తెలిపారు .ఈ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 17 సోమవారం నాడు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎక్సలెంట్ చైర్మన్ యూసఫ్ షరీఫ్ , వారు మాట్లాడుతూ . క్రీడల వలన శారీరక , మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు . విద్యార్థిని , విద్యర్తులలో క్రీడా స్ఫూర్తిని ,పోటీతత్వాన్ని మరియు ఐకమత్యన్ని పెంపొందించడం ఈ క్రీడల యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ వేడుకలకి ముఖ్య అతిదిగా బయ్యారం సి . ఐ వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ. విద్యార్థులు సెల్ ఫోన్ వాడటం తగ్గించి చదువు పై ధ్రుష్టి పెట్టాలని అన్నారు . అదే విధంగా విశిష్ట అతిదులుగా హాజరు అయిన ఎం .ఇ.ఓ నాగయ్య మరియు బయ్యారం ఎస్ . ఐ పి.సురేష్ , కరకగూడెం ఎస్ . ఐ పి వి ఎన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్షాన్ని ఏర్పరుచుకుని చదివి జీవితంలో బావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు . అనంతరం ఆరు రోజుల పాటు సీనియర్ మరియు జూనియర్ విభాగాలలో జరిగిన కబడ్డీ,డ్రాయింగ్,లెమన్ & స్పూన్ , పరుగు పందెం మొదలైన క్రీడలలో విజయం సాదించిన విద్యార్థినివిద్యార్థులకు అతిథుల చేత బహుమతులను అందజేశారు . పాఠశాలలోని ఉపాధ్యాయినిఉపాధ్యాయులకు మరియు ఇతర సిబ్బందికి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అతిథుల చేత శాల్వతో సత్కరించి బహుమతులను అందించారు . ఈ వేడుకలలో విద్యార్థునుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి . ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల డైరెక్టర్స్ ఖాదర్ షరీఫ్ , యూసఫ్ షరీఫ్, యాకుబ్ షరీఫ్ , ఎం . వి నర్సా రెడ్డి, నరేంద్ర , సురేష్, ఇంచార్జ్ లు మరియు ఉపాధ్యాయినిఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...







# భద్రాద్రిలో శివయ్యకు లక్ష బిల్వార్చన

- **గోదావరిలో కార్తీక స్నానాలు ఆచరించిన భక్తులు**
- **ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన రామయ్య**
- **నిత్యన్నదాన పథకంకు విరాళం**

**భద్రాచలం, నవంబర్ 17 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన అన్నపూర్ణ సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా మారేడు దలాలతో అభిషేకం నిర్వహించారు. అలాగే అధిక సంఖ్యలో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు. అదేవిధంగా తెల్లవారుజామున పవిత్ర గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించారు. అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించగా, స్వామి వారు సోమవారం సందర్భంగా ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన వెంకటేశ్వర్లువెంకట పార్వతి దంపతులు రూ.1,01,116, భద్రాచలంకు చెందిన గోవిందం పార్ధసారధి మల్లిక దంపతులు రూ.1,01,116లు నిత్యన్నదాన పథకంకు విరాళంగా అందజేశారు.



# ప్రతి ఒక్క గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు ఐటీడీఏ పీవో బి రాహుల్

**భద్రాచలం, నవంబర్ 17 ( డిడి9 వార్త)**



మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలనుండి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజన కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ సమస్యల గురించి గిరిజన దర్బార్ లో విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుండి యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు దరఖాస్తులు వచ్చాయి. అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ,గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుట కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుట కొరకు, నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వితంతు, ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్లు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్ట్రో మరియు ఆన్లైన్ ద్వారా నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,ఆర్సిఓ గురుకులం అరుణ కుమారి,ఏ డి ఎమ్ హెచ్ ఓ సైదులు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు,ఏపీఓ పవర్ వేణు , ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ ఆదినారాయణ,హెచ్ ఈ ఓ లింగా నాయక్,ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది ప్రమీల భాయ్, మోహన్, నాగేశ్వరరావు, జోగారావు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాకీ కర్తవ్యం... ప్రమాదంలో ఉన్న వ్యక్తికి ప్రాణాధారంగా బ్లూ క్లోట్స్

- **డయల్–100 కాల్‌కి మెరుపు వేగంగా స్పందించిన బ్లూ క్లోట్స్**
- **అత్యవసర సమయంలో ఖాకీ స్పందనకు స్థానికుల ప్రశంసల వరద**

**పెద్దపల్లి,నవంబర్ 17(డీడీ9 వార్త):**
రామగుండం పోలీస్ కమీషనరేట్ ఏన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఖాకీ సేవాభావం మరోసారి ఔన్నత్యం చాటుకుంది. ఏన్టీపీసీ-ఎస్‌బీఐ బ్యాంక్ దగ్గర రోడ్డుపై అనారోగ్యంతో కుప్పకూలిన వ్యక్తిని గమనించిన స్థానికులు వెంటనే డయల్-100కు సమాచారం అందించారు. కాల్ వెళ్లిన కొద్ది నిమిషాల్లోనే బ్లూ క్లోట్స్ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. విధిలో ఉన్న కానిస్టేబుల్ నవీన్ రావు సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడిని సురక్షితంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టాడు. ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకున్న నవీన్ స్పందనను అక్కడి ప్రజలు అభినందించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారనే విశ్వాసాన్ని మరోసారి నిలబెట్టిన సంఘటనగా వ్యాఖ్యానించారు.

కానిస్టేబుల్ నవీన్‌ను ఎస్ఐ ఉదయ్ కిరణ్‌తోపాటు అధికారులు అభినందించారు.



# భగవద్గీతతో మానసిక స్థైర్యం

- **నేటి సవాళ్లను ఎదుర్కొనే దివ్య ఔషధం**
- **విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలంలో భగవద్గీత కంఠస్థ పోటీలు**

**భద్రాచలం, నవంబర్ 17 (డిడి 9 వార్త)**
భగవద్గీత కేవలం ఒక పవిత్ర గ్రంథం మాత్రమే కాదని, అది మానవ జీవితానికి, కర్మ సిద్ధాంతానికి, ధర్మానికి శిఖరాయమానం అని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ప్రాంత అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ ఓరుగంటి సురేష్‌కుమార్ అన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలోని సవాళ్లను ఎదుర్కొనేందుకు బాలబాలికలకు గీత జ్ఞానం మానసిక స్థైర్యాన్ని, స్పష్టమైన దృష్టిని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. భద్రాచలంలోని శ్రీకృష్ణుని ఆలయంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు ఘనంగా జరిగాయి. భద్రాచలం ప్రఖండ అధ్యక్షుడు తాటిపాముల తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓరుగంటి సురేష్‌కుమార్ హాజరై ప్రసంగించారు. గీత, అర్జునుడి విషాదాన్ని దూరం చేసిన దివ్య ఔషధం లాంటిదని, ప్రతి విద్యార్థి గీతను అభ్యసించడం ద్వారా ఉత్తమ పౌరుడిగా, నిస్వార్థపరుడిగా ఎదుగుతారని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధర్ సీత మాట్లాడుతూ, ధర్మం, సంస్కృతి, హిందూ సమాజ ఐక్యత కోసం వీహెచ్‌పీ చేస్తున్న కృషిని వివరించారు. హిందూ సమాజాన్ని జాగృతం చేయడం, సేవా కార్యక్రమాలు, ధార్మిక విద్యను ప్రోత్సహించడంలో వీహెచ్‌పీ ముందుందని తెలిపారు. విద్యార్థుల్లో గీత పట్ల మమకారాన్ని పెంచే లక్ష్యంతో, ఈ పోటీలను గీతలోని ఆరవ అధ్యాయంపై నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. పోటీల్లో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నతస్థాయిలో గెలుపొందిన చిన్నారులకు ఈ సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు. అలాగే, తొలి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు ఈ నెల 23న కొత్తగూడెంలో జరగనున్న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రఖండ కార్యదర్శి కొమ్మరాజు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మేకల సిద్ధార్థ, ఉప కార్యదర్శులు భీమపాక వెంకటరమణరావు, మణికంఠ, ప్రకండ అర్చక పురోహిత్ తులసీదాసుతో పాటు పలువురు వీహెచ్‌పీ నాయకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాదాలపై సీపీ అంబర్ కిషోర్ ఝా దృష్టిసారింపు!

- **రాజీవ్ రహదారిపై బ్లాక్ స్పాట్‌ల పరిశీలన – 'అరైవ్ అండ్ అలైవ్' లక్ష్యంతో నివారణ చర్యలకు స్పష్టమైన ఆదేశాలు**



**పెద్దపల్లి,నవంబర్ 17(డీడీ9 వార్త):**
రామగుండం సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి సారించారు. కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, రాజీవ్ రహదారి సహా కీలక మార్గాలపై ఉన్న బ్లాక్ స్పాట్‌లను వ్యక్తిగతంగా పరిశీలించారు. ప్రమాదాలు అధికంగా చోటు చేసుకునే ప్రాంతాల్లో వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

**కమిషనర్ మాట్లాడుతూ...**
ప్రతి ప్రాణం విలువైనది... రోడ్డు ప్రమాదాలు తగ్గించడం మా మొదటి కర్తవ్యమది. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు 70% వరకు తగ్గవచ్చు అన్నారు. సీపీ ప్రత్యేక దృష్టితో ట్రాఫిక్ విభాగం, రోడ్డు భద్రతా విభాగం సంయుక్తంగా అరైవ్ అండ్ అలైవ్ కాన్సెప్ట్‌తో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. హెల్మెట్ లేకుండా, సీటుబెల్ట్ లేకుండా వాహనం నడిపేవారిపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుంది. ఓవర్‌స్పీడ్, తప్పుదారులు, డేంజరస్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ శాఖకు సహకరించాల్సిందిగా సీపీ విజ్ఞప్తి చేశారు.



# ఏటూరు నాగారంలో నార్కోటిక్ స్నిఫర్ డాగ్ తో విస్తృత తనిఖీలు

**ఏటూర్ నాగారం నవంబర్17 (డిడి 9 వార్త)**

ఏటూరునాగారం మార్కెట్ ఏరియాలో అన్ని కిరాణా షాపులలో స్థానిక ఎస్.ఐ రాజకుమార్, నరేష్ లు వారి సిబ్బందితో నార్కోటిక్ స్నిపర్ డాగ్ తో విస్తృత తనిఖీలు నిర్వహించారు. మండలంలో ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు మరియు చిన్నపిల్లలకు గుట్కా సిగరెట్లు అమ్మినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్ర మిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ గోపి, విక్రమ్ తదితరులు ల పాల్గొన్నారు.

# ఖని విద్యార్థినికి బంగారు పతకం

- **ఏఐలో ప్రతిభ చాటిన సింగరేణి కార్మికుడి కూతురు**

**పెద్దపల్లి, నవంబర్ 17(డీడీ9 వార్త):**

హుజురాబాద్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని కైలాస మోనా మరోసారి ఖని ప్రాంతం గర్వించుకునేలా చేసింది. జేఎన్‌టీయూ ఆఫిలియేటెడ్ కాలేజీలన్నింటిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచి బీ.టెక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విభాగంలో బంగారు పతకం సాధించింది.

సింగరేణి ఆర్జీ3 ఏరియా ఓసీపీ 2లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న కైలాస లక్ష్మీకాంతరావు-సంధ్యారాణి దంపతుల ద్వితీయ కుమార్తె మోనా చిన్ననాటి నుంచే చదువులో చురుకుదనం కనబరుస్తూ ముందంజలో ఉండేదని తల్లిదండ్రులు తెలిపారు. నాలుగో తరగతి లోనే ప్రతిభ మెరిపించిన మోనాను అప్పట్లోనే స్కూల్ యాజమాన్యం అభినందించి తల్లిదండ్రులను సన్మానించిన విషయాన్ని వారు స్మరించుకున్నారు. ఏఐ-ఎంఎల్ కోర్సులో ప్రవేశం పొందిన తరువాత పాఠ్యాంశంపై పట్టుదలతో కృషి చేస్తూ, అధ్యాపకుల సూచనలతో పాటు స్వయంగా గూగుల్ వంటి వేదికల ద్వారా పరిజ్ఞానాన్ని విస్తరించుకుందని వారు చెప్పారు. కళాశాల యాజమాన్యం అందించిన సహకారం, ప్రత్యేక శ్రద్ధ ఈ విజయంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా మోనా మాట్లాడుతూ...**

డిపార్ట్‌మెంట్ హెడ్, అధ్యాపకులు అందించిన ప్రోత్సాహం వల్లే ఈ బంగారు పతకం సాధ్యమైంది. తల్లి దండ్రులు, అక్కయ్య, మేనమామలు, కళాశాల స్నేహితుల సహకారం నా బలం అని తెలిపింది. కిట్స్ కళాశాల యాజమాన్యం ఆమె విజయంపై అభినందనలు తెలియజేసింది. త్వరలో జరగనున్న విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మోనాకు బంగారు పతకం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.




# పొగమంచు తీవ్రత కారణంగా వాహనదారులకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

- **పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్**

**గోవిందరావుపేట, నవంబర్ 17 డిడి 9( వార్త)**

ప్రతినిధి మండల పరిధిలో శీతాకాల కాలంలో ఉదయం మరియు రాత్రి కాలాల్లో పొగమంచు తీవ్రమైనందున రహదారులపై ముందున్న వాహనాలు కనిపించకపోవడం వల్ల ప్రమాదాల అవకాశాలు పెరిగాయి. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్ గారు అన్ని వాహనదారులకు సక్రమ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ద్విచక్ర వాహనదారులకు సూచనలు**

1. స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.
2. హైబీమ్ ఉపయోగించకండి — లో బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి.
3. వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి.
4. రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడుకోవాలి.
5. రోడ్డు తడిగా ఉంటే సడన్ బ్రేక్ నివారించండి — స్కిడ్ ప్రమాదం ఉండొచ్చు.
6. టర్నింగ్ ముందు ఇన్‌డికేటర్ ఇవ్వాలి.
7. రాత్రి/తెల్లవారుజామునకు విభజించిన ప్రయాణాలు తగ్గించండి — ఈ సమయాల్లో పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉంటుంది.
8. గ్లవ్స్ తప్పనిసరిగా ధరించండి — చేతులు చల్లబడితే వాహననియంత్రణ తగ్గుతుంది.

ఫోర్‌వీలర్ డ్రైవర్లకు సూచనలు

1. ఫాగ్ ల్యాంప్స్ లేదా లోబీమ్ లైట్లు మాత్రమే వాడాలి.
2. వేగాన్ని తగ్గించి నెమ్మదిగా నడపాలి.



3. ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే 3-4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలి.
4. డిఫాగర్ ఉపయోగించండి లేదా విండోలను కొద్దిగా ఓపెన్ చేయండి — ఫాగింగ్ నివారించాలి.
5. విజిబిలిటీ తక్కువగా ఉంటే హాజార్డ్ లైట్లు వాడండి.
6. పొగమంచు లేదా వంకర దారులలో ఓవర్‌టేక్ చేయవద్దు.
7. లైన్ మార్కింగ్‌లు, రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపండి.
8. వైపర్స్, లైట్లు, బ్రేకులు ముందుగానే సరిచూడండి.
9. సడన్ బ్రేకులు లేదా మలుపుల వద్ద వేగం తగ్గించండి

**సాధారణ సూచనలు**

ప్రయాణం ముందుగా ప్లాన్ చేసి తొందరపడొద్దు. హెడ్‌లైట్లు, ఫాగ్ లైట్లు శుభ్రంగా ఉంచండి. రోడ్డుపై ఉండే సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి. విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే — సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండండి.

**ప్రజల భద్రతే మా లక్ష్యం.**

శీతాకాలంలో రోడ్లపై జాగ్రతగా ఉండి సురక్షితంగా ప్రయాణించాలని పస్రా ఎస్ఐ అబ్బు కమలాకర్ గారు కోరారు.

# గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

- **ఉపాధ్యాయులు బోధన సామర్థ్యాలను మెరుగుపరచుకోవాలి.**
- **గిరిజన సంక్షేమ శాఖ డీడీ అశోక్**

**భద్రాచలం, నవంబర్ 17 డిడి9 వార్త**




ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సబ్జెక్టుకు సంబంధించిన బోధన సామర్థ్యాల అభివృద్ధి, ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభ్యాసన ప్రక్రియలు పరిశీలించి పర్యవేక్షణ చేయడానికి అందిస్తున్న ఈ శిక్షణను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 5 రోజుల ఉపాధ్యా సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాపాల్గొని శిక్షణ కార్యక్రమమును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఈ ఐదు రోజుల సామర్థ్య నిర్మాణ శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులకు సులభంగా పాఠ్యపుస్తకాలు బోధించడానికి ఉపయోగపడుతుందని, దీనిని ఉపాధ్యాయులందరూ చక్కగా ఉపయోగించుకొని పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధించడానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ మరియు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఆయన కోరారు. హెచ్‌ఎంలు పరిపాలన విభాగంలో మెలకువలు నాయకత్వ లక్షణాల పెంపుదలకు తరగతి గదిలో అభ్యాసన ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం 180 మంది ఉపాధ్యాయులు,12 మంది డి.ఆర్.పీలు పాల్గొన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఏసీఎంఓ రమేష్, ఎస్ సి ఆర్ పిలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులు చనిపోతున్న పట్టించుకోరా!!

- **రోడ్డు లేక రిస్క్... సింగరేణిలో నిత్యం 'డెత్ జర్నీ' చేస్తున్న కార్మికులు!**

**పెద్దపల్లి, నవంబర్ 17(డీడీ9 వార్త):**

సింగరేణి ఆర్జీ3 ఏరియాలో కార్మికుల ప్రాణాలకు విలువే లేకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు, మాజీ బీజేపి మండల అధ్యక్షుడు మోలుమూరి శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోల్ కారిడార్ రోడ్, పన్నూరు సెంటర్ నుంచి ఏ ఎల్ పి మైన్ వరకు రోడ్డు వేయాలని ఎన్నిసార్లు కోరినా... నేటికీ స్పందన శూన్యం. విజిలెన్స్‌కి ఫిర్యాదు చేసినా కదలికే లేదని ఆయన మండిపడ్డారు. ఇలాగే కొనసాగితే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి నేరుగా తీసుకెళ్తాం అని శ్రీనివాస్ హెచ్చరించారు. దేశంలోనే అతిపెద్ద లాంగ్‌వాల్ ఏ ఎల్ పి మైన్‌లో రోజు 3వేల మంది కార్మికులు పని చేస్తారు. కానీ వారికి వెళ్లడానికి సరైన రోడ్డు కూడా లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో అవినీతి, అక్రమాలు కళ్ల ముందు జరుగుతున్నా... ఆర్జీ 3 ఏరియాలో విజిలెన్స్ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని ఆరోపించారు. కాంట్రాక్ట్ పనులు, యంత్రాల వినియోగం, బొగ్గు రవాణా— ప్రతీ విషయంలో అవకతవకల పరంపర కొనసాగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. విజిలెన్స్ ఉందా? లేదా? అనే సందేహం ప్రజల్లో మొదలైంది అని వ్యాఖ్యానించారు. కార్మికుల చెమటతో కంపెనీ ఎదుగుతోంది... సెంటినరీ కాలనీ వంటి ప్రాంతాల సమస్యలు పట్టించుకోకపోవడం... అభివృద్ధి పనులు నిలిచిపోవడం... అధికారులు నిర్లక్ష్యం చూడలేకపోతున్నామని శ్రీనివాస్ మండిపడ్డారు. యూనియన్ నాయకులూ నిమ్మకు నీరెత్తినట్టు చూస్తూ ఉండటం కూడా బాధాకరమని అన్నారు. ఆర్జీ3 లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై స్వతంత్ర విచారణను వెంటనే ప్రారంభించాలి, రోడ్ల సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బీజేపి సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారం భక్తులకు నిరంతర విద్యుత్ ..!!

- జాతర పరిసరాలలో ముమ్మ రంగా పనులు,,
- ఈసారి కూడ వ్వుస్తుగానె విద్యుత్ సౌకర్యం,,



**ఏటూరునాగకరం ఏజెన్సీ నవంబర్ 17 (డిడి 9 వార్త )**

మేడారం సందర్శించే భక్తులకు మెరుగైన నిరంతర విద్యుత్ అందించుటకు ఉన్నతాధికారులు కృషిచేస్తున్నారు. పనులు ముమ్మరంగా సాగుతున్నాయి, జాతర పరిసరాలను ఎనిమిది క్లస్టర్లుగా చేసి, క్లస్టరుకు 6 గురుబృందం పనులు చేస్తారన్నారు, ఈబృందానికి ఒక అధికారి ఉంటారు ఆయనసారధ్యంలో పనులు జరుగుతాయన్నారు. గతనుబవాలను దృష్టిలో పెట్టుకుని సమస్యలను అధిమించుతామన్నారు, భక్తులకు ఏలాంటిలోటుపాట్లు లేకుండా సరఫరాను అందించ నున్నట్లు తెలిపారు, ఎలాంటిసమస్యలు లేకుండా కరెంటు సరఫరా ఉంటుందన్నారు ములుగు జిల్లాపరంగా డివిజనల్ అధికారి ఆద్వర్యంలో ఈ పనులు జరుగుతాయన్నారు. ఏసమస్య ఏర్పడినా ఆ అధికారి దృష్టికి తేవాలన్నారు. జాతర పరిధిలోని గద్దెలు, జంపన్న వాగు, చిలకలగుట్ట, ఆర్టీసి వైజంక్షన్, నార్లాపురం చింతలక్రాస్, కొత్తూరు, ఊరట్టం, ఇవియె కాకుండా మేడారం, కొత్తూరు లోని సబ్ టేషన్లకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రసాలోని హెవీ విద్యుత్ సబ్ టేషన్ ద్వార సరఫరా అందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు,




# దేశంలో అసమానతలు లేని విద్య కావాలి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

- పిడిఎస్‌యూ 23వ జిల్లా మహాసభ ప్రారంభం
- ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలక ప్రభుత్వాలు

**కొత్తగూడెం, నవంబర్ 17 ( డిడి9వార్త )**

అసమానతలు లేని, అందరికీ అందుబాటులో ఉండే సమాన విద్యావిధానం కోసం విద్యార్థులు పోరాడాలని ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 23వ మహాసభ సందర్భంగా మణుగూరులో జరిగిన ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని నరసయ్య ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో మతతత్వ భావాలను వ్యాప్తి చేస్తోందని విమర్శించారు. పాఠ్యపుస్తకాల నుంచి భగత్ సింగ్, అంబేద్కర్, గాంధీజీ వంటి జాతీయ నాయకుల చరిత్రలు, డార్విన్ సిద్ధాంతం, మొఘలుల చరిత్రను తొలగించి, చరిత్రను వక్రీకరిస్తున్నారని ధ్వజమెత్తారు. సమాన విద్యకు డిమాండ్: సంపన్న వర్గాలకు, అట్టడుగు వర్గాలకు ఒకే రకమైన విద్య ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారానే సాధ్యమని, ప్రైవేటు సంస్థలతో అంతరాలు పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన రూ. 9,000 కోట్లకు పైగా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహాల్లో కాస్మోటిక్ చార్జీలు, డైట్ బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

మహాసభలో పలు అంశాలపై తీర్మానాలు చేశారు. వాటిలో ప్రధానమైనవి

జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలి.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, తగిన బడ్జెట్ కేటాయించాలి. అంతకు ముందు, ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. పీడీఎస్‌యూ సీనియర్ నాయకులు బానోత్ నరేందర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సభలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, అరుణోదయ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు ఒక జబ్బు

- అనుబంధాలను తెంచేస్తుంది, అనర్థాలను తెస్తుంది
- డబ్బు పట్ల జాగ్రత్తగా ఉండాలి
- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు





**బోనకల్,నవంబర్ 17,(డిడి9 వార్త):**

మానవీయ విలువలను ధ్వంసం చేస్తూ మనుషుల మధ్య అనుబంధాలను తుంచేస్తున్న డబ్బు పట్ల మనుషులు జాగ్రత్తగా ఉండాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ స్టడీ సర్కిల్ అభిప్రాయపడింది. డబ్బు చేస్తున్న తప్పుడు పనులను గుర్తిస్తే వాటికి పరిష్కారాలను ఆలోచించవచ్చని సభ్యులు తెలిపారు.ఆదివారం ఆదివారం రాత్రి 7 గంటలకు ఖమ్మం జిల్లా బోనకల్ మండల చొప్పకట్లపాలెం గ్రామంలోపల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాడునేడురేపు అనే అంశంపై 5వ వారం స్టడీ సర్కిల్ జరిగింది. కన్వీనర్ బోయనపల్లి పున్నయ్య అధ్యక్షత వహించారు. 23 మంది ఈ స్టడీ సర్కిల్ లో పాల్గొని డబ్బు కారణంగా సమాజానికి జరుగుతున్న చెడు ఏమిటన్నది తమ అభిప్రాయాలను వెల్లడించారు. కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ డబ్బు వల్ల మనుషులు జ్ఞానం కోల్పోతున్నారన్నారు. డబ్బున్నవారినే గొప్పవారిగా చూడడం వల్ల అందరూ డబ్బు సంపాదించడానికే ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఏ ఆఫీసుకుపోయినా అధికారులు కూడా డబ్బున్నవాడికే సలాం కొట్టడం, లంచాలు తీసుకుని పనులు చేయడం వల్ల రాజ్యాంగం గురించో మరోదాని గురించో పుస్తకాలలో చదువుకున్న జ్ఞానమంతా వేస్ట్ అనే అభిప్రాయం కలుగుతుండడమే దీనికి కారణమన్నారు. డబ్బుంటే చెత్త మనుషులు కూడా గొప్ప రాజకీయ నాయకులుగా చెలామణీ అవుతున్నారన్నారు.

కిలారు సురేష్ మాట్లాడుతూ వస్తు మార్పిడి సౌలభ్యం కోసం తయారుచేసుకున్న డబ్బు ఉత్పత్తి విధానాన్ని, శ్రమ విలువను పక్కదోవ పట్టిస్తుందన్నారు. శ్రమ చేస్తే వస్తువులు తయారవుతాయన్న జ్ఞానం కాస్తా డబ్బుంటే వడ్డీ ద్వరా డబ్బు సంపాదించవచ్చనే జ్ఞానంగా చెలామణి అవుతుండడం దారుణమన్నారు.

కొండేటి ప్రవీణ్ మాట్లాడుతూ డబ్బు అనేది బంధాలను, బంధుత్వాలను నాశనం చేస్తూ మనుషుల మధ్య ఐక్యతను దూరం చేస్తోందన్నారు.

బోయనపల్లి అంజయ్య మాట్లాడుతూ డబ్బుంటే ఏదైనా సాధ్యమేనన్న భ్రమలు పెంచడం వల్ల మనిషి మూర్ఖునిలా తయారవుతున్నాడన్నారు. డబ్బు అవసరం ఎంత మేరకు అన్న జ్ఞానం పెంచాలన్నారు.

కొండేటి అప్పారావు మాట్లాడుతూ డబ్బు సంపాదన, ఆస్తి కూడబెట్టుకోవడం కోసం హత్యలు చేసేంతవరకు మనిషి దిగజారుతున్నాడన్నారు.

చలమల హరికిషన్ రావు మాట్లాడుతూ తలసరి ఆదాయం లెక్కింపులో ప్రభుత్వ వైఖరి కారణంగా దేశ సంపదలో అంతరాలు మరుగున పెట్టాలని చూస్తున్నారన్నారు. ఆర్థిక కుబేరులను, అప్పుల అప్పారావులను సమానంగా చూడకూడదన్నారు. సంపద పంపిణీలో అసమానతలు ఏర్పడడం వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు.

ఉన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డబ్బుంటే చాలు ఏమైనా వస్తుందడంతో అందరూ శ్రమ చేయడం లేదన్నారు. శ్రమ ద్వారానే వస్తువులు తయారవుతున్నపుడు అందరూ శ్రమ చేయాల్సిందేనన్నారు. కానీ నేటి సమాజంలో అందరూ సమానంగా శ్రమ చేయడం లేదన్నారు. కొందరు శ్రమ చేయకుండానే అన్నీ అనుభవిస్తుంటే మరి కొందరు అధిక కాలం శ్రమ చేస్తున్న తగిన ఫలితం రావడం లేదన్నారు.

కొండేటి ప్రియాంక మాట్లాడుతూ డబ్బు మనిషి మనసును కంట్రోల్ చేస్తుండడం వల్ల అనేక ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు. డబ్బుతో విలాసాలు చేయొచ్చని వివిధ రకాల తప్పుడు ఆలోచనలు చేసేలా మనుషుల మనసులను డబ్బు సంపాదన అనే ఆలోచన కలుషితం చేస్తోందన్నారు.

రచ్చా శివ మాట్లాడుతూ ఆహార ధాన్యాలు పండించాల్సిన పంట పొలాలు డబ్బు సంపాదన కోసం వ్యాపార పంటలు వేస్తూ, విచ్చల విడిగా పురుగు మందులు కొడుతూ అనేక విధాలుగా నాశనం చేస్తున్నారనీ ప్రజల ఆరోగ్యంతోపాటు పర్యావరణమూ దెబ్బ తింటోందన్నారు. పొలంపై యాజమాన్యం అనే పెత్తనం వల్ల ఇష్టం వచ్చిన పంటలు అంటే లాభం వచ్చే పంటలు పండిస్తున్నారు తప్ప మనుషులకు అవసరమైన పంటలు పండించడం లేదన్నారు. డబ్బు సంపాదన అనే యావ వల్ల అన్నింటికంటే జరుగుతున్న ప్రమాద మిదేనన్నారు.

బొప్పాల అజెయ్ కుమార్ మాట్లాడుతూ డబ్బు మంచి నౌకరు, చెడ్డ యజమానిగా ఉంటోందన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడుకునేలా డబ్బు పాత్రను సరిచేసుకోవలసిన బాధ్యత సమాజానిదేనన్నారు. సమాజానికి సరిపడా అవసరమైన ఉత్పత్తులు కాకుండా యజమానులకు లాభం తెచ్చే ఉత్పత్తులను తయారుచేయడానికి కారణం డబ్బుకు ఎవరు యజమానిగా ఉండాలన్నదానిని బట్టి ఉంటుందన్నారు.

పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు మాట్లాడుతూ డబ్బు మారక సాధనంగా కాక వ్యక్తుల యాజమాన్యంలో పెట్టుబడిగా మారినపుడు అనేక అనర్థాలు సృష్టిస్తుందన్నారు. కార్ల్ మార్క్స్ చెప్పినట్లు తగినంత లాభం వస్తే పెట్టుబడి చాలా సాహసిస్తుంది. 10శాతం లాభం వస్తుంది అనుకుంటే ఎక్కడికైనా ప్రయాణం కడుతుంది. 20శాతం లాభం వస్తుందనుకుంటే ఎక్కడ లేని ఆసక్తి చూపిస్తుంది. 50శాతం లాభం వస్తుందంటే సిగ్గూ,ఎగ్గులను వదిలేస్తుంది. 100శాతం లాభం వస్తుందనుకుంటే అన్ని మానవీయ చట్టాలను తుంగలో తొక్కుతుంది. 300 శాతం లాభం వస్తుందనుకుంటే ఎంతటి చౌర్యానికైనా వెనుకాడదు. దానికోసం ఎంత రిస్క్ తీసుకోవడానికైనా సిద్ధపడుతుంది. చివరికి తన యజమానికి ఉరి బిగించడానికైనా సిద్ధపడుతుందని తెలిపారు. డబ్బు పెట్టుబడిగా మారకూడదన్నారు. వ్యక్తిగత పెట్టుబడికీ, సామాజిక పెట్టుబడికీ ఉన్న తేడా గురించిన జ్ఞానాన్ని ప్రజలందరికీ అర్థం అయ్యేలా ప్రయత్నం చేయాలని కోరారు.

కన్వీనర్ బోయనపల్లి పున్నయ్య మాట్లాడుతే వచ్చే వారం మనీ మేనేజ్మెంట్ అనే అంశంపై చర్చ ఉంటుందనీ, డబ్బుని ఎలా సంపాదించాలి? ఎలా వాడుకోవాలి? అనే ప్లానింగ్ పై మాట్లాడుకుందామని తెలిపారు.

# రాత్రుళ్ళు మరియు తెల్లవారుజామున ప్రయాణాలు చేయకండి

- _ఏటూరు నాగారం ఎస్సై రాజ్ కుమార్

**ఏటూర్ నాగారం నవంబర్17 (డిడి 9 వార్త)**

చలికాలం మొదలవడంతో వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వరకు వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఎస్. ఐ రాజ్ కుమార్ ప్రజలను కోరారు. ప్రధానంగా ఏటూర్ నాగారం అడవి ప్రాంతాల్లో తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువగా వుంటుంది కనుక ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్దప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని సూచించారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.






# స్వామియే... శరణమయ్యప్ప

- **నిత్యం అయ్యప్ప నామస్మరణలతో మారుమోగుతున్న ఆర్ఎఫ్ సి ఎల్ క్షేత్రం**
- **ఆర్ఎఫ్ సి ఎల్ లో వెలసిన హరిహర సుతుడు**
- **మణికంఠ మహిమతో వెలిగిన ఆరాధ్య దైవం**
- **మూడు దశాబ్దాల క్రితం కొలువైన అయ్యప్ప ఆలయం**
- **ముప్పై ఏళ్లుగా వేలాది మంది ఆకలి తీరుస్తున్న అన్నదాన యజ్ఞం**
- **చిన్న రేకుల షెడ్‌లో మొదలై—భక్తుల విశ్వాసంతో శోభించిన మహాసన్నిధి!**

**పెద్దపల్లి, (డిడి9 వార్త)**

**ముప్పై ఏళ్ల కిందట**...

ఎవరూ పెద్దగా పట్టించుకోని, చెట్లు-చిత్తడులతో నిండిన ఓ మూలచోట

రేకుల షెడ్ కట్టుకుని కొద్దిమంది స్వాములు ప్రారంభించిన ఆ ఆధ్యాత్మిక పర్వం...

ఈరోజు ఫెర్టిలైజర్ సిటీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం రూపంలో

వేలాది భక్తులను దీవించే పవిత్ర శక్తి కేంద్రంగా ఎదిగింది.

అది కేవలం దేవాలయం కాదు—

భక్తి, సేవ, నిబద్ధతతో నిర్మించబడిన 30 ఏళ్ల ఆధ్యాత్మిక చరిత్ర!

**గురుస్వామి 'నాయక్' దివ్య దర్శనం**

భక్తుల జీవితాల్లో జ్యోతి వెలిగించిన ఆధ్యాత్మిక విప్లవం

నాలుగు దశాబ్దాల క్రితం రామగుండం ప్రాంతంలో నాయక్ అనే గురుస్వామి ప్రభావం, దర్శనం వలన యువతలో ఆధ్యాత్మికతకు కొత్త వెలుగు వచ్చింది. వారి మార్గ దర్శకత్వమే తరువాత అనేక స్వాములను తీర్చి దిద్దింది. ఆ రోజుల్లో స్వాములు వేలితో లెక్క పెట్టే స్థాయిలో ఉన్నా నేడు వారి సేవలు, వారి తపస్సు ఈ దేవాలయాన్ని మహోన్నతంగా తీర్చిదిద్దింది.

**మూడుదశాబ్దాలుగా ఆగని 'అన్నదాన పవిత్ర యజ్ఞం**

అన్నదాత అయ్యప్ప—భక్తుల పొట్టను నింపే మహోన్నత సన్నిధానం కేవలం ఆరాధనతో ఆగిపోని ఈ క్షేత్రం...30 ఏళ్లుగా ప్రతి కార్తీకం—ప్రతి మాండలం—ఎటువంటి విరామం లేకుండా అన్నదానం చేస్తూ వస్తోంది.

**ఈ ఏడాది కూడా నవంబర్ 17 నుంచి జనవరి 14 వరకు**

ప్రతిరోజూ అన్నదానం, పడి పూజలు, భజనలు, అభిషేకాలు, స్వాముల సేవలు ఎంతో భక్తి పూర్వకంగా జరగనున్నాయి. ఇటీవల దాతల సహకారంతో నిర్మించిన నూతన అన్నదాన మండపం ఇప్పుడు అయ్యప్ప కృపతో కళకళలాడుతోంది. ఈ సేవ యజ్ఞానికి తోడ్పడుతున్న దాతలు.. ఈ దేవాలయ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే వ్యక్తులు.

**ఆర్ఎఫ్‌సిఎల్ అయ్యప్ప—భక్తుల జీవితాలను మార్చిన మణికంఠ దివ్య శక్తి**

గోదావరిఖని, ఎలుకలపల్లి, ఎన్టీపీసీ, 8 ఇంక్లైన్ కాలనీ, లక్ష్మీపురం...ఈ ప్రాంతాల్లోని అనేక కుటుంబాలు అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలతో వచ్చిన మార్పులు, జీవితంలో తిరగబడిన అనుభవాలు నేటికీ చెబుతూనే ఉంటాయి. చాలామంది యువతను ఆధ్యాత్మిక జీవన మార్గంలోకి నడిపించి, వీరిని గురుస్వాములుగా తీర్చిదిద్దిన ఈ క్షేత్రం— ఈ ప్రాంతంలో భక్తి కొత్త దిశగా ఎదిగిన ప్రత్యక్ష సాక్ష్యం.

**పూజారీ–గురుస్వాముల సేవ దేవాలయ అభివృద్ధికి పునాది**

ఈ దేవాలయం వెనుక నిలిచిన సేవా శిల్పులు వీరే... పూజారి అశోక్ శర్మ, గురుస్వామి ఆడెపు లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు బయ్యపు ప్రభంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు రాజేశం, రాజన్న గౌడ్, ఉప్పరి రమణయ్య, శ్యామ్ సుందర్ గౌడ్, సధాకర్ గౌడ్, శ్రీనివాస్, యాదవ్

**ఇలా మరెందరో**...

వారి శ్రమ—ఆత్మీయత—సేవా తత్వం ఈ సన్నిధానానికి బలం, భక్తికి దిక్సూచి.





**టెంపుల్ ప్రెసిడెంట్ బయ్యపు ప్రభంజన్ రెడ్డి**



**ఆలయ అర్చకులు కర్నె అశోక్ శర్మ**



**ఆలయ గురు స్వామి ఆడెపు లక్ష్మీనారాయణ**

**అయ్యప్ప' అనగానే భక్తులలో ఉప్పొంగే భావోద్వేగమే ఈ క్షేత్రం శక్తి!**

ఎన్నో కుటుంబాల్లో వెలుగు నింపిన సన్నిధానం... అనేక భక్తుల జీవితాలు మార్చిన మహిమ... ముప్పై ఏళ్ల చరిత్రతో నిలిచిన పవిత్ర పునీత భూమి...అన్నదాన ప్రభువు అయ్యప్ప కృపగా పరిగణించిన ఈ దేవాలయం— ఈ ప్రాంత భక్తులకు గర్వకారణం. కార్తీకమాసం మొదలు జనవరి 14 వరకు.. -మాండల దీక్ష - పడి పూజలు - అభిషేకాలు...

ఈ మొత్తం కాలం ఆర్ఎఫ్‌సిఎల్ అయ్యప్ప సన్నిధి భక్తుల సందడి, భజనలు, అయ్యప్ప శరణు ఘోషలతో నిండిపోనుంది. భక్తి జ్వాలలు ఎగసి పడే రోజులు ఇవి...స్వామి పాదసేవతో పవిత్రమయ్యే అత్యంత శుభకాలం. ఫెర్టిలైజర్ సిటీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం *భక్తుల హృదయాల్లో శాశ్వతంగా వెలిగిపోయే క్షేత్రం!

# ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్య కేసులో సాక్షులను బెదిరిస్తున్న నిందితులు

- **పోలీస్ స్టేషన్ లో నాగేశ్వరరావు తండ్రి కృష్ణ ఫిర్యాదు**

**బోనకల్, నవంబర్ 17,(డిడి9 వార్త):**

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఎర్రబోయిన కృష్ణ తన కుమారుడు ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్య కేసులో నిందితులుగా ఉన్న వారు సాక్షులను బెదిరిస్తున్నారని స్థానిక పోలీస్ స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుదారు ఎర్రబోయిన కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. 26 అక్టోబర్ 2023న నా పెద్ద కుమారుడు ఎర్రబోయిన నాగేశ్వరరావు ను గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉమ్మనేని రమేష్ తో పాటు మరికొందరు కలిసి అతి కిరాతకంగా హత్య చేశారన్నారు ,నాగేశ్వరరావు హత్య విషయంపై సత్తుపల్లి కోర్టులో సాక్ష్యాలు చివరి దశకు చేరుకున్నాయి. ఇటీవల నా మనవడు ఎర్రబోయిన నాగేశ్వరరావు కుమారుడు సురేందర్ ను రోడ్డుమీద మోటార్ సైకిల్ ఆపి ఉమ్మనేని బాబు,ఉమ్మనేని రమేష్ నీ సంగతి,మీ నాయకుల సంగతి చెబుతాం అంటూ బెదిరించారు.కోర్టులో సాక్ష్యాలు చెబుతారా అని బెదిరించారన్నారు,ఇటీవల మా గ్రామంలో 7 నవంబర్ 2025న ఓ పెళ్లి ఊరేగింపు కార్యక్రమం సందర్భంగా ఈ కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న పసుపులేటి నరేష్‌ని నీవు సాక్ష్యం చెబుతావా నీ సంగతి తేలుస్తానని ఉమ్మనేని రమేష్‌బెదిరించారనీ తెలిపారు,ఉమ్మనేని రమేష్ అతని కారులో గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులను ఎక్కించుకొని సాక్షుల ఇళ్ల వైపు, మా పార్టీ ప్రధాన నాయకుల ఇళ్ళ వైపు గ్రామంలో అర్ధరాత్రి సమయంలో ఒక సమయం అంటూ లేకుండా తిరుగుతూ మమ్ములను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారాన్నారు,ఇప్పటికే చింతకాని మండల పరిధిలోనే పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావుని అతి కిరాతకంగా హత్య చేశారు. ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్య కేసులో ఉమ్మని రమేష్, ఉమ్మనేని బాబు నిందితులుగా ఉన్నారు. మేము జైలుకు పోవలసి వస్తే కొంతమందిని హత్య చేసి జైలుకు పోతాం అని గ్రామంలో బహిరంగంగా బెదిరిస్తున్నారు. సామినేని రామారావుని చంపితేనే ఏమి కాలేదని మాట్లాడుతున్నారు. ది 28 అక్టోబర్ 2025న ఉదయం 7:30 గంటల సమయంలో మేము సత్తుపల్లి కోర్టుకు సాక్ష్యం చెప్పేందుకు కారులో వెళుతుండగా ఉమ్మనేని రమేష్, అతని కొంతమంది అనుచరులు వెంబడించి మమ్ములను ఆపే ప్రయత్నం చేశారు. హత్య కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న కళ్యాణపు కిరణ్ కుమార్ మెడికల్ షాపును పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన వారిని కూడా ఏమీ చేయలేదు. మేము ఏమి చేసినా మాకు ఏమి కాదని మాట్లాడుతున్నారు. గ్రామంలో ఇప్పటికే హత్య జరిగిందని మరల అటువంటి సంఘటనలు జరగకుండా గ్రామంలో శాంతిభద్రతలను కాపాడాలని నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో ఎర్రబోయిన కృష్ణ కోరినట్లు తెలిపారు.

# చిన్న అరుణాచల ఆలయంలో అపశ్రుతి

- **నీళ్లనుకుని తలపై పోసుకున్న పెయింట్ థిన్నర్ - ఇద్దరు భక్తురాళ్లకు తీవ్ర గాయాలు**

**దుమ్ముగూడెం నవంబర్ 17, ( డిడి 9 వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం గ్రామంలో వెలసిన చిన్న అరుణాచల ఆలయంలో సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదం భక్తులను దిగ్భ్రాంతికి గురిచేసింది. పెయింటింగ్ పనుల కోసం ఉంచిన పెయింట్ థిన్నర్‌ను నీళ్లుగా పొరబడిన ఇద్దరు మహిళా భక్తురాళ్లు తలపై జల్లుకునే ప్రయత్నం



చేయడంతో, సమీపంలోని దీపం కారణంగా మంటలు చెలరేగి వారికి తీవ్ర కాలిన గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్‌లోని కూనవరం గ్రామానికి చెందిన కృష్ణవేణి (55), ఈశ్వరమ్మ (58) అనే ఇద్దరు భక్తురాళ్లు



గాయపడ్డారు. ఆలయంలో పూజలు చేసుకున్న అనంతరం, ఆలయ పక్కనే ఒక బకెట్‌లో ఉంచిన పెయింట్ థిన్నర్‌ను ఆ ఇద్దరు మహిళలు నీళ్లుగా భావించారు. దీన్ని పవిత్ర జలంగా భావించి తలపై జల్లుకోవాలని ప్రయత్నించారు. అదే సమయంలో, థిన్నర్ చినుకులు పక్కనే వెలిగించి ఉన్న దీపంపై పడటంతో క్షణాల్లోనే మంటలు చెలరేగాయి. ఆ మంటలు వారి దుస్తులకు అంటుకోవడంతో ఇద్దరికీ తీవ్ర కాలిన గాయాలయ్యాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన తోటి భక్తులు తక్షణమే స్పందించి మంటలను ఆర్పివేశారు.

గాయపడిన ఇద్దరినీ వెంటనే నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు, గాయాల తీవ్రత దృష్ట్యా మెరుగైన వైద్యం కోసం వారిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన ఆలయ ప్రాంగణంలో విషాద వాతావరణాన్ని సృష్టించింది.



# ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం

- **నిరుపేద బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయం**

**వెంకటాపురం నూగురు నవంబర్ 17 ( డిడి9 వార్త )**

మానవత్వాన్ని చాటుకుంటూ, నిరుపేద ఎస్టీ కుటుంబానికి అండగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిలిచింది. ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, వీరభద్రవరం గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలిక సొలం అనన్య, చిన్న వయసులోనే జీవితకాలపు వ్యాధి అయిన షుగర్‌తో బాధపడుతోంది. గత సంవత్సరం తండ్రిని కోల్పోవడంతో అనాథలైన ఈ కుటుంబం అత్యంత నిరుపేదరికంలో ఉంది.

ఈ విషయం తెలుసుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు మరియు వెంకటాపురం మండల కార్యదర్శి బట్ట నాగేందర్ తమ వంతు సాయంగా బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు గ్రామస్తులు, యువకులు అంతా ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొలం సుధాకర్, సొలం ఓంపతి, పోడెం సురేష్, మాటూరి వెంకటేష్, సొలం సతీష్, బంద రాము, గగ్గురి రమేష్ సహా గ్రామస్తులు మరియు యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులను అభినందించారు.

# బీర్కూరు గ్రామంలో భారీ దొంగతనం – 10 లక్షల వరకు ఆస్తి నష్టం

**బాన్సువాడ,నవంబర్ 17(డిడి9 వార్త):**

బీర్కూర్ మండల కేంద్రంలోని గాండ్ల సంజీవ్ ఇంట్లో భారీ దొంగతనం జరిగింది. దోచుకున్నవారిలో ఐదు తులాల బంగారం, 13 తులాల వెండి, సుమారు మూడు లక్షల రూపాయల నగదు మరియు ఇంటి పత్రాలు (పట్టా, పాస్ పుస్తకం) ఉన్నాయి.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, రెండు రోజుల క్రితం అతని అత్తగారు చింతకుంట గ్రామానికి బారెడు పోచమ్మ పండుగ కోసం వెళ్ళి, సోమవారం సాయంత్రం ఇంటికి చేరినప్పుడు, దోపిడి జరిగినట్లు తెలిసింది.



ఇంటి తాళాలు పగలగొట్టి దోపిడి జరిగిందని ఆయన తెలిపారు.సంఘటన స్థలానికి డీఎస్పీ విట్టల్ రెడ్డి చేరి, క్లూస్ టీమ్ ద్వారా వేలిముద్రలను సేకరించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ పేర్కొన్నారు. అయనవెంట సిఐ తిరుపతయ్య, ఎస్సై మహేంద్ర మరియు స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.





# సాయి గంగా శరణాలయాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

**నిజామాబాద్, నవంబర్ 17(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో బోర్గం (పి)లో ఉన్న సాయి గంగా శరణాలయం (సందగిరి భూమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నిజామాబాద్) వృద్ధాశ్రమాన్ని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి పి.సాయి సుధా సోమావారం సందర్శించారు. ఈ సందర్భంగా జడ్జి ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు బెడ్ షీట్లు పంపిణీ చేశారు. వృద్ధుల యొక్క ఆరోగ్య పరిస్థితిలను, భోజన విషయంలో శ్రద్ధచూపి వారి మంచి చెడులను తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉన్నట్లయితే తక్షణమే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి గంగా శరణాలయం చైర్మన్ సందగిరి భూమా రెడ్డి దంపతులు, జిల్లా న్యాయ వేదిక సంస్థ మెంబర్ శైలజ రెడ్డి, ఇతర సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహలు,బాలల హక్కుల పై అవగాహన

**బజార్ హత్నూర్, నవంబర్ 17 (DD9వార్త):--**

బాల్య వివాహాలను నిరోదించ టం, నియంత్రించటం ప్రతి ఒక్కరు బాధ్యత గాతీసుకొని మెలగాలని బాలల సంరక్షణ కేంద్రం సమన్వయ అధికారి సతీష్ , డి హెచ్ ఈడబ్ల్యూ ఆర్థికఅక్షరాస్యతనిపుణుడునిఖిలేశ్వర్రెడ్డిలుఅన్నారు.జిల్లామహిళా ,శిశుసంక్షేమ,దివ్యాంగులవయోవృద్ధుల సంక్షేమ శాఖల అధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహలు, బాలల హక్కులపైఅవగాహనకార్యక్రమాన్నిసోమవారం రోజు బజార్హత్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల&కేజీబీవీపాఠశాలల్లోనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్య వివాహ చట్టం, బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలుతదితరఅంశాలు పిల్లలకు తెలిపారు.అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల గురించి తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపదలో ఉన్నపిల్లలు,బడిమానేసినపిల్లలు, వివక్షకు, వేధింపులకు గురవుతున్న బాలలు,అక్రమరవాణా,బడిలోకఠిన శిక్షలు, ఇలా ఏ రకమైన సమస్య ఉన్న 1098 బాలల సహాయ కేంద్రంలని సంప్రదించాలని చెప్పారు. అత్యవసర నెంబర్ లు 100, 181 నంబర్ల పై అవగాహనా కల్పించారు. బాల్యవివాహనిషేధచట్టంఅమలులో ఉందని,బాల్యవివాహంలుచేసిన,లేదా చేసే వారికీ సహకరించినా రూపా

యలు ఒక లక్ష వరకు జరిమానా, 2 సంవత్సరాలవరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందనితెలిపారు. విద్యార్థులకు బాలల హక్కులను తెలియజేసి వారితోప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలోపాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ,అంగన్వాడీటీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.




# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఐటీడీఏ పీఓ దంపతులు బి. రాహుల్, మనిషా రాహుల్

**భద్రాచలం, నవంబర్ 17 (డిడి9 వార్త)**

పవిత్రమైన కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో, భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ గారు మరియు వారి ధర్మపత్ని మనిషా రాహుల్ దంపతులు సోమవారం రాత్రి దర్శించుకున్నారు.

రామయ్య దర్శనార్థం విచ్చేసిన పీఓ దంపతులకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం, వారికి ఆలయంలో సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో స్వామి వారిని దర్శించుకోవడం అత్యంత పుణ్యప్రదమని అర్చకులు తెలిపారు. పూజల అనంతరం, పీఓ దంపతులకు ఆలయ వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా పీఓ దంపతులు భద్రాద్రి రామయ్య ఆశీస్సులు పొందడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.





## బజార్ హత్నూర్ ప్రజవాణికి ఆరు శాఖల అధికారులు మాత్రమే హాజరు

**బజార్ హత్నూర్, నవంబర్, 17 (DD9వార్త ):-**

బజార్ హత్నూర్ మండలంలో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొను టకు పూర్తి స్థాయి అధికారులు రాలేదు. రెవెన్యూ శాఖ, పంచా యతీ రాజ్, వైద్య,అటవీ,పోలీ స్, వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు మాత్రమే వచ్చారు.మిగితా శాఖల వారు రాలేదు. విద్యా, రోడ్డురవాణా ,అంగన్వాడీ,పశువైద్య, ఐ టీ డి ఏ, కరెంటు సరఫరా, వెలుగు శాఖ, ఉపాధి హామీ పథకం తదితరశాఖ అధికారులు హాజరు కాలేదు.ప్రజా వాణికి అన్ని శాఖల అధికారులు రావాలి, అయితే నే మండలం లో ప్రజావాణికి మంచి స్పందన వచ్చి ప్ర జలుతమ సమస్యలు చెప్పుకొనే అవ కాశం ఉంటుంది. ఈ రోజు రెండు గంటల వరకు రెండు దరఖాస్తులు వచ్చినట్లు బజార్ హత్నూర్ తహసీ ల్దార్ శ్యామ్ సుందర్ తెలిపారు.ప్రజా వాణి కి ఎంపీడీఓ శ్రీనివాస్, బజార్ హత్నూర్ డాక్టర్ కే. భీం రావ్,ఫారెస్ట్ అధికారి కేశవ్,పోలీస్ అధికారి ప్రభు, వ్యవసాయ అధికారి సంతోష్ లు హాజరు అయినారు.



## ప్రయాణ ప్రాంగణమా? ప్రయివేట్ వాహనాలకు అడ్డనా?

**బజార్ హత్నూర్, నవంబర్ 17(DD9వార్త):--**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని తెలంగాణ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగ ణంలో ప్రయివేట్ వాహనాలు తిష్ట వేసుకొని ఉన్నవి. ఇది ప్రయాణ ప్రాంగణం కాదని ప్రయివేట్ వాహ నాలకు అడ్డాగా మా రిందని పలు విమర్శలువస్తున్నాయి. పంటలు కోసే యంత్రాల వాహ నాలు, ఇసుకను తెచ్చి అమ్ముకొనే వారు సైతం టారస్ లలో ఇసుకను తెచ్చి ట్రాక్టర్లలో నింపుకొని కొనేవారికీ సరఫరా చేస్తున్నారు. కరెంటుస్తం బాలుకూడాఇక్కడేవేసిఉంచారు. ఇది ప్రయాణ ప్రాంగణంలా లేదు. కిరాయి ప్రాంగణంలా తలపి స్తున్న పట్టించుకోను వారు గతి లేదు. ఇలాంటి ప్రయాణ ప్రాంగణం లోకి బస్సులు ఎలా వస్తాయి. ప్రయ నీకులకుకూర్చొనిఉండుటకుకుర్చీ లు లేవు. మరుగుదొడ్లు మరుగున పడిపోయాయి. వర్షాలు కురిసే కాలంలో కూడా ఇక్కడ బస్సు లు తిరుగుటకు అవకాశం ఉన్న చక్కని బస్సు స్టాండ్ ఇది.దీన్ని పట్టించు కోక పోవడంతో ఇదిలా తయారు అయినది. ప్రయివేట్ వ్యక్తులకు ఆడిందే ఆట పాడిందే పాటగామా రింది.ఇకనైనాసంబంధించిన అధి కారులుఈ ప్రయాణ ప్రాంగ ణం పట్లశ్రద్ధ వహించి తగుచర్యతీసు కుని చక్క బర్చాలనిపలువురు ప్రజ లు కోరు తున్నారు.

# గుడుంబాతయారీ , దేశీదారు అమ్మకాలు జరిపే వ్యక్తులకు రూపాయలు 50,000 జరిమానా

**బజార్ హత్నూర్, నవంబర్, 17(DD-9వార్త):-**

ఇచ్చోడ ఎక్సయిజ్ శాఖ పరిధిలో గుడుంబా తయారీ దారులకు, దేశిదారు అమ్మకాలు జరిపే వారిని పక్కా సమాచారం తో పట్టుకొని జరిమానా లు విధించినట్లు ఇచ్చోడ ఎక్సయిజ్ సిఐ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నవి.గుడిహత్నుర్ మండలం లోని ముత్నూర్ గ్రామానికి చెందిన రామంచల జమున అనే మహిళగుడుంబా తయారు చేస్తూ దొరికింది. ఆమెను గుడి హత్నుర్ తహసీల్దార్ వద్ద హాజరు పర్చగా రూపాయలు 20,00000 జరిమానా విధించారన్నారు.సొనాల మండలం గు



ట్టపక్క తండా గ్రామానికి చెందిన మట్ట చందర్ సింగ్ మహారాష్ట్ర నుంచి దేశీదా రును అక్రమంగా తీసుకొనివచ్చిఇక్కడఅ మ్మతూ పట్టుబడటంతోఆయనకు జరి మా నారూపాయలు30000/ లను సొనాల తహశీల్దార్ విధించారని తెలిపారు. జరి మానాను సదరు వ్యక్తులతో సోమవారం రోజు చలాన్ రూపంలో(20,000 +30,000) 50,000రూపాయలుకట్టిం చినట్లు ఎక్సైజ్ సీఐ పేర్కొన్నారు. ఎవరైనా వ్యక్తులు అక్రమ గుడుంబాకల్గిఉన్నా,మ హారాష్ట్రకు చెందిన లిక్కర్ తీసుకు వచ్చిన,


GOVERNMENT OF TELANGANA
ORIGINAL
TREASURY/PAO Code: 0102
Treasury Challan No: 6503091998
Major Head: 0039 State Excise
Minor Head: 150 Fines and Confiscations
Sub Head: 01 Fines and Confiscations
DDO Code: 01012304001
Amount Rs.: 30000
In words Rupees: THIRTY THOUSAND ONLY
Purpose: BREACH
Remitter's Name & Address: MATTA CHANDHAR SINGH
Head of Account verified
Dated 16-11-2025
S.T.O/T.O
S.T.O/Bank Manager
Note:Seperate challan should be used for each detailed head
K.VIKAS
17 NOV 2025

నిల్వ ఉంచి అమ్మిన , కఠిన చర్యలు తీసు కుంటామని తెలిపారు.

# ఉట్నూర్ ఐ టీ డి ఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం ఇచ్చిన పర్ధాన్ గిరిజనులు

**బజార్ హత్నూర్, నవంబర్ 17(DD-9వార్త):-**

ఆదిలాబాద్ జిల్లాలో పర్ధాన్ గిరిజ నులు అత్యంత వెనుక బడి ఉన్నారని ఆదివాసీ పర్ధాన్ సమాజ సేవా సంఘం (తెలంగాణ ), ఆదిలాబాద్ కమిటీ అధ్య ర్యంలో ఉట్నూర్ ఐ టీ డి ఏ ప్రాజెక్టు అధి కారికి సోమవారం రోజు ఒక వినతి పత్రం ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా లోని ఆదివాసీ పర్ధాన్ కులస్తులు కడు దీన స్థితిలో బతు కుతున్నారని అందులో తెలిపారు. చాలా మందికి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేవు. వ్యవసాయ భూములు లేవని కూలీ నాలి చేసుకొని జీవి స్తున్నారు అని తెలిపారు. అన్ని విధాలుగా ఆదివాసీ గిరిజన పర్ధాన్ కులస్తులను ఆదుకొని వారి మనుగడ ప్ర శ్నార్థకం కాకుండా చూడాలని అధికారి ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు ఉయిక సుదర్శన్,ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## నిజామాబాద్ జిల్లా వైద్య అధికారుల విశిష్ట సేవలకు ఆత్మీయ సన్మానం

**నిజామాబాద్, నవంబర్ 17(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ జిల్లా వైద్య & ఆరోగ్య శాఖలో ఉప జిల్లా వైద్య & ఆరోగ్య అధి కారులుగా తమ విశిష్ట సేవలతో జిల్లా ఆరోగ్య వ్యవస్థ అభివృద్ధికి విశేషంగా తో డ్పడ్డ డాక్టర్ జె.రమేష్, డాక్టర్ తుకారాం రాథోడ్ లను జిల్లా వైద్య & ఆరోగ్య అధి కారిణి రాజశ్రీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహిం చారు. డాక్టర్ తుకారాం రాథోడ్ పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు జిల్లా వైద్య & ఆరోగ్య అధికారిగా నియమించ బడగా, డాక్టర్ రమేష్ కూడా పదోన్నతి పొంది నివాస వైద్య అధికారిగా నిర్మల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పరిధిలో ఉన్నత స్థానంలో పోస్టింగ్ పొందారు.ఈ అధికారులు జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలు సజావుగా అందించడంలో, ప్రజారోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో చేసిన నిస్వార్థ సేవలను, కృషిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్ర శంసించారు. కొత్తగా స్వీకరించబోయే ఉన్నత బాధ్యతల్లో కూడా వీరు గొప్ప విజయం సాధించాలని మరింత మందికి సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని అత్యంత ఆత్మీయంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్య అధికారులు, కార్యాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాలూర పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 17(డీడీ9 వార్త) :**

దేశంలోని వ్యవసాయ, సామాజిక రంగాల అభివృద్ధిలో సహకార సంస్థల పాత్రను పునరుద్ఘాటిస్తూ అఖిల భారత వ్య వసాయ సహకార సంఘ వారోత్సవాలలో భాగంగా 72వ వారోత్సవాలను సాలూర మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, సహకార గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వక్తలు సహకార ఉద్యమం యొక్క చరిత్ర, లక్ష్యాలు మరియు చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడంలో పీఏసీఎస్ యొక్క ప్రా ముఖ్యతను వివరించారు. ఈ సంవత్సరం వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం "జాతీయ అఖిల భారత సహకార రం గమునకు క్రమబద్ధీకరమైన రోడ్ మ్యాప్" అనే అంశంపై చర్చించారు. సహకార సంఘాలను ఆధునీకరించ డం, రైతులకు సకాలంలో, పారదర్శకమైన రుణ సదు పాయాలు కల్పించడం, వ్య వసాయ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ అవకాశాలను కల్పించడం, సహకార రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమ ర్థవంతంగా ఉపయోగించడం వంటి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలపై దృష్టి సారించారు. ఈ చర్చల ద్వారా వెలువడిన సూచనలు సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసి, దేశాభివృద్ధికి దోహద పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పీఏసీఎస్ సభ్యులు ముఖ్య అతి థులను, రైతులను శాలువాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ శంకర్, పీఏసీఎస్ అల్లే ఛైర్మెన్ జనా ర్ధన్, తహసీల్దార్ శశి భూషణ్, ఎంపిడివో శ్రీనివాస్, ఏఓ శ్వేతా, ఏవో గంగా సాగర్, పీఏసీఎస్ సీఈఓ బస్వంత్ రావు, సభ్యులు సంజీవ్ రెడ్డి, ముట్టెన్ గంగారాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

